క్లుప్తంగా

మాదలలో వినాయకుడికి పూజలు

మాదల(ముప్పాళ్ల): గ్రామంలోని బొడ్డురాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలోని లడ్డూ ప్రసాదాన్ని భక్తులు రూ.56 వేలకు దక్కించుకున్నారు. పూజలందుకున్న వినాయకుడిని సోమవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా వినాయకుడి చేతిలో ఏర్పాటు చేసిన లడ్డూ వేలం నిర్వహించగా నాము పరమేష్ రూ.56 వేలకు దక్కించుకున్నారు. ప్రసాదాన్ని కమిటీ సభ్యులు తిరుమలశెట్టి అయ్యప్ప, మల్లిఖార్జున, వెంకటసైదయ్య, రావికింది నాగరమేష్‌బాబు, సైదుబాబు, రామారావు, రమేష్, తాళ్ళ శ్రీనివాసరావు, కందిపాటి మహంకాళిరావు పాల్గొని అందించారు.

కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన



నకరికల్లు: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో గుండ్లపల్లి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. నరసరావుపేట నుంచి వచ్చిన ప్రముఖ కంటివైద్యశాల సిబ్బంది 240 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో 140మందికి కంటిశుక్లము ఆపరేషన్ చేయాలని గుర్తించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

గ్రామసభల ద్వారా ఉపాధి పనుల గుర్తింపు



నకరికల్లు: ఉపాధి హామీ పనులు గ్రామాల అభివృద్ధికి, ప్రజల ఆర్థిక వెసులుబాటుకు దోహదపడతాయని ఏపీఓ రామకృష్ణ తెలిపారు. 2024–25 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనుల గుర్తింపునకు సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. నర్సింగపాడులో నిర్వహించిన గ్రామసభలో వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లు, పొదలు, రాళ్ల ఏరివేత, పంటకాలువలో ఏర్పాటు, సీసీ రోడ్లు తదితర ప్రజావసరమైన పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపడతామని అన్నారు.

దూళ్లిపాళ్ల ఇన్‌చార్జి సర్పంచిగా లక్ష్మి



సత్తెనపల్లి: మండలంలోని ధూళ్లిపాళ్ల గ్రామ ఇన్‌చార్జి సర్పంచిగా కుంభా లక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సర్పంచిగా సేవలందించిన కొజ్జా మహాలక్ష్మి అనారోగ్య కారణంగా సెలవు పెట్టడంతో ఆమె స్థానంలో ఇన్‌చార్జి సర్పంచిగా కుంభా లక్ష్మిని నియమించారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలో కుంభా లక్ష్మికి నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, ఏపీడీ పి.వెంకటనారాయణ, ఎంపీటీసీ కుంభా వీరమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, ధూళ్ళిపాళ్ల ది ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్, స్థానిక నాయకులు ఉన్నం హుసేనయ్య, అబ్బూరి వీరాంజ నేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కార్యవర్గం



క్రోసూరు: క్రోసూరు మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా చుండూరి సత్యనారాయణ, సెక్రటరీగా దేవరశెట్టి నాగేశ్వరరావు నియమితులైనట్లు సోమవారం ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆమేరకు నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భాగంగా వాసవీ క్లబ్ పూర్వ అధ్యక్షుడిగా పనిచేసినందుకు గుర్తింపుగా గుగ్గిలం విజయశేఖర్‌కు వచ్చిన గోల్డ్ మెడల్‌ను ఎమ్మెల్యే బహూకరించారు. వాసవీక్లబ్ 2024 అధ్యక్షుడిగా బింగీన వీస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు తొమ్మండ్రు నాగేశ్వరరావు, కట్టమూరి అప్పారావు, కోటా ప్రభాకరరావు, కూనల శ్రీనివాసరావు, జుజ్జూరి వెంకట్రావు, కూరపాటి లక్ష్మీనారాయణ, చుండూరి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టికి సత్కారం

అమరావతి: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడిగా నియమితులైన భవిరిశెట్టి హనుమంతరావును సోమవారం మండల పరిధిలోని ఆయన స్వగ్రామమైన మల్లాది గ్రామస్తులు సత్కరించారు. క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీన రసింహారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు సత్కరించారు.

మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయం



గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

అమరావతి: జాతిపిత గాంధీ బోధించిన అహింసా మార్గం ప్రపంచానికి అనుసరణీయమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటరులోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కోట్లాది మంది ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన గాంధీ అహింసా మార్గాన్ని ఎంచుకుని శాంతి, సహనం, సత్యం, సమైక్యతలతో ఆదర్శంగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కరుణకుమారి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ హష్మీ, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఆలా లక్ష్మీనారాయణ, నాయకులు నందూరి కరుణబాబు, విన్నకోట సాంబశివరావు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, చిలకా సాంబయ్య పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటాలకు ఎంపీపీ మేకల హనుమంతరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓలు శ్రీనివాసరావు, శివబాబు, ఏపీఓ సుధారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు బసవయ్య, శివశంకర్, సాయిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నకరికల్లు: మండలంలోని దేచవరంలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.నగేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఏ బాలకృష్ణ, ఆయా కార్యాలయాల్లో సంబంధిత అధికారులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నకరికల్లులోని చౌత్రాసెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజుపాలెంలో..

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గణపవరం గ్రామ సచివాలయంలో తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజుపాలెం గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచి పులిబండ్ల అశోక్, ఎంపీటీసీ బత్తుల సాంబశివరావు గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనుపాలెం, కోటనెమలిపురి, ఇనిమెట్ల, పెదనెమలిపురి తదితర గ్రామ సచివాలయాలలో గాంధీజయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో జీడీసీఎంసీ చైర్మన్ పాలవాయి ఆదినారాయణ, సర్పంచులు సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, బొలమాల నాగమల్లేశ్వరరావు గన్నుపల్లి వెంకటరమణబుల్లిబాబు, కొర్రకూటి వెంకాయమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మంచు నందనం, పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



దేచవరంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

గాంధీజీ కలలను నిజం చేస్తున్నాం..

క్రోసూరు: జాతీయ విగ్రహాల సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి దారి చూపిన మహాత్ముడు కన్న కలల్ని జగనన్న పాలనలో నిజం చేస్తున్నామని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ఇంటి వద్దకే తీసుకురావటం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. క్రోసూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ పుస్తకాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ: అహింసా మార్గం ద్వారా మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజీ అడుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపీపీ చెన్నుపురెడ్డి పద్మావెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెల్లంకొండ రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో తహసీల్దార్ నిర్మల, ఎంపీడీఓ వెంకటరెడ్డి, ఏపీఓ కోటమ్మ, సర్పంచి బద్దూరి శ్రీలక్ష్మి, ఎంపీటీసీ బద్దూరి రమాదేవి, శేషిరెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో....

మండల కేంద్రమైన బెల్లంకొండలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ బొమ్మల సెంటర్‌లో మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు ముప్పవరపు సుబ్బారావు, మద్దు ఆంజనేయులు, గొడవర్తి హనుమంతరావు, ఆయ్యప్ప, వెచ్చ అంకారావు, మద్దు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా....

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి, సీతారామస్వామి దేవాలయాల ముందున్న గాంధీ మహాత్ముని విగ్రహానికి సోమవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మాజీ చైర్మన్ సీహెచ్‌ఎస్సార్కే సాయిరెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ సాతర్ల శ్రీనివాసరావు, సర్పంచి కంబాల వీరబాబు, ఉప సర్పంచి జానీ, సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి రంగయ్య, మాజీ చైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు సూరే రామలింగేశ్వరరావు, అన్నవరపు శ్రీనివాసరావు, సూరే సాంబశివరావు, సూరే రామారావు, గుండా రమేష్‌బాబు, అనుముల వెంకటేశ్వరరావు, కమల్ సైదా, బీరువాలజాని పాల్గొన్నారు.



గాంధీమహాత్ముని విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

ప్రజలకు మేలు చేసేందుకే సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: అందరికీ మేలు చేయాలన్న సంకల్పంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పేర్కొన్నారు. క్రోసూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష, 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలపై పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఏర్పాటు చేసిన నాణ్యమైన వైద్యం గురించి వివరించాలన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్షలు కూడా ప్రభుత్వం ఉచితంగా చేస్తుందని వివరించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పేదల వైద్యం కోసం ఇంత పెద్ద ఎత్తున ఖర్చుచేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజ్‌లకు శంకుస్థాపన చేయడంతో పాటు వాటిలో ఐదు మెడికల్ కాలేజీలను ఇప్పటికే ప్రారంభించారన్నారు. ప్రజలకు మంచి చేస్తున్నాం కాబట్టే ప్రజల్లోకి ఇంత ధైర్యంగా ఇన్నిసార్లు వెళ్తున్నామన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇలా ప్రజల్లోకి వెళ్లే ధైర్యం చేసిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్, బెల్లంకొండ ఎంపీపీ పద్మావెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, పార్టీ మండల అధ్యక్షులు వెలది అప్పారావు, పాశం శ్రీనివాసరెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, అమరావతి మంగిసెట్టి కోటేశ్వరరావు, పెదకూరపాడు నుండి బెల్లంకొండ మీరయ్య, అచ్చంపేట నుండి సర్పంచి కంభాల వీరబాబు, చిల్కా చంద్రయ్య, చింతారెడ్డి సాయిరెడ్డి, బాబు, చంద్రబాబు, మాజీ యార్డు డైరెక్టర్ అంబటి నారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

15 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

వినుకొండ(నూజెండ్ల): మండలంలోని విఠంరాజుపల్లి సాయిబృందావనం (చిన్నషిరిడీ) అఖండ జ్యోతి ప్రదాత హిమాలయ గురూజీ ఆశీస్సులతో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు జరుగుతాయని శాంతిఆశ్రమం ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హిమాలయ గురూజీ చేతుల మీదుగా ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతదేశంలో మునుపెన్నడూ జరగని విధంగా రెండవసారి అంగరంగ వైభవంగా జరిగే దసరా నవరాత్రులు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు కొల్‌కత్తా కళాకారులతో అమ్మవారి మట్టి విగ్రహాలను తయారు చేయించి దివ్య అలంకరాలు, నివేదనలు జరుపుతామన్నారు. కార్యక్రమంలో పెండేల పుల్లారావు, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, పెండేల మోహన్‌రావు, కాశీ, సురేష్, ఏరువా నాగమునిరెడ్డి, రెడ్డి వెంకటరత్నం, జెట్టి శ్రీనివాసరావు, అచ్యుత సుబ్బారావు, మేడం రమేష్, మేడపి వెంకట్రావు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న హిమాలయ గురూజీ

వినుకొండలో వాలీబాల్ క్రీడా పోటీలు

వినుకొండ టౌన్: నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వాలీబాల్ క్రీడా పోటీలు, ఎంపికలను వినుకొండ పట్టణ శివారులోని లయోలా ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రవి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలను అండర్ – 14, 17 విభాగాలలో బాలబాలికలకు నిర్వహించగా, ఎంపికైన విద్యార్థులను వేజండ్లలో ఈ నెల 6న జరగనున్న జిల్లా స్థాయి జట్టుకు ఎంపికచేస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బి.అనురాధ, కె.వి. రమణబాబు, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు యలమంద, బాలభాస్కర్, చిరంజీవి, రాధాకృష్ణమూర్తి, రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రవి

నర్సింగపాడులో జూనియర్ సివిల్ జడ్జి పూజలు



నకరికల్లు: తెలంగాణలోని దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టనున్న కొమ్మవరపు వెంకటసాయి హరీష్‌బాబు మండలంలోని నర్సింగపాడులోని శ్రీఅన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరాలయంలో, శ్రీ మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు చేశారు. నకరికల్లు వాసి అయిన వెంకటసాయి హరీష్‌బాబు తెలంగాణలోని దేవరకొండ జడ్జిగా నియమితులయ్యారు. తొలిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టనుండడంతో కుటుంబ సమేతంగా ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు.

వినాయక విగ్రహం వద్ద పూజలు



అచ్చంపేట: స్థానిక దాసుళ్ల బజారులు 15 రోజులుగా పూజలందుకుంటున్న వినాయకుడి విగ్రహ నిమజ్జనం సోమవారం నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

గాంధీజీ భావితరాలకు ఆదర్శం



పట్టణంలోని ఏఎంసీలో గాంధి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

- చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు
- వాడవాడలా మహాత్మగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

సత్తెనపల్లి: అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్ముడు గాంధీజీ భావితరాలకు ఆదర్శమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లంచర్ల మాట్లాడుతూ ఓ వైపు స్వాతంత్ర్య పోరాటం కొనసాగిస్తూ మరోవైపు శాంతి, సామరస్యాల కోసం ఉద్యమించిన రాజకీయవేత్త, మార్పు కోసం సాగే పోరులో నీతి, అహింస, ప్రజాస్వామ్య హక్కులు ముఖ్యమని చాటి చెప్పిన నిరాడంబరుడు మహాత్మ గాంధీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గాంధీ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందిన మహనీయులు ఎందరో ఉన్నారని వివరించారు. అహింసనే ఆయుధంగా స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన ఘనత గాంధీజీకే దక్కిందన్నారు. ఆయన సిద్ధాంతాలు, ఆలోచనలను ఆచరించి ఆయనకు ఘనమైన నివాళులర్పిద్దామన్నారు. తొలుత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, నాయకులు అచ్యుత శివప్రసాద్, ఆకుల రమేష్, పెద్దింటి వెంకటేశ్వర్లు(చిట్టి), నందిగం ఆదాం, దుగ్గి భద్రయ్య, ఎస్ఎం యూనస్, లోకా మాధవ, సిరిగిరి వెంకట్రావు, రామారావు పాల్గొన్నారు.

■ రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర అనే అంశంపై పట్టణ స్థాయిలో వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న వంద మంది విద్యార్థుల్లో మొదటి బహుమతి పొందిన కె.బవ్య హర్షిణి, రెండో బహుమతి కె.హేమన్య, షేక్ అర్షియా తబసం, మూడో బహుమతి సాధించిన చైత్ర, రిజ్వానాలకు పతకాలు, సర్టిఫికెట్లు, పెన్నులు పంపిణీ చేశారు. 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్, కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు, ఏకుల జ్యోతిర్మయి, యాక్సిస్ బ్యాంక్ మాతంగి రాహుల్ గౌతమ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరి హరే రామ చెంచయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొత్తా రామకృష్ణ, సింగరి మధుసూదన్ రావు, దేవతి సుబ్బారావు, పెరుమాళ్ల లక్ష్మి శివన్నారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, కొత్తూరు విశ్వేశ్వరరావు, జవాజి లక్ష్మి, వెలుగూరి శరత్, నగర సంకీర్తన అధ్యక్షుడు అన్నం వెంకటరమణ, కటకం సాయి రమేష్, కాపుగంటి వెంకటరత్నం, జి. శ్రీనివాసరావు, కాల్వపల్లి శివారెడ్డి పాల్గొన్నారు.

■ పట్టణంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్, వెలుగూరి శరత్, నందిగామ ఆదాం, కాటుమాల డేవిడ్, తుమ్మల వెంకటేశ్వరరావు, షేక్ గని, సంకుల తిరుమలరావు, సందెపోగు గాంధీ పాల్గొన్నారు.

■ లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ అధ్యక్షుడు మంచికంటి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్‌జైలు ఎదుట ఉన్న గాంధీజీ విగ్రహం దగ్గర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మునికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. గాంధీ చూపిన శాంతిమార్గం ఈనాడు దేశానికి ఎంతైనా అవసర మన్నారు. అనంతరం క్లబ్ సేవా కార్యక్రమాలు లో భాగంగా సీనియర్ లయన్, ఎంజేఎఫ్ కోట వేంకటేశ్వర్లు సౌజన్యంతో ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్ బాధ్యులు కంబాల వేంకటేశ్వరరావు, తోట చినసాంబశివరావు, కె.రాజశేఖర్, పెద్దింటి వేంకటేశ్వర్లు, పొత్తూరి రామకోటయ్య, కె.విష్ణువర్ధనరావు, వి.వి.ఆర్.కె.ఆచార్యులు, తవిటి భావన్నారాయణ పాల్గొన్నారు.

■ పట్టణంలోని 24వ వార్డులో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీవిగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి ఉన్నారు.

పట్టణంలోని తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయంలో, అన్ని సచివాలయాలల్లో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చల్లంచర్ల సాంబశివరావు, తహసీల్దార్ ఎస్.సురేష్, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, డెప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

■ కలాం చేయూత వ్యవస్థాపక అధ్యక్షుడు వేలుగూరి శరత్ ఆధ్వర్యంలో ఉల్లంగుల రాము కుటుంబానికి చేయూత అందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, బీసీ నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు శెట్టి ఆనంద్, ఆకుల రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు బగ్గీ నరసింహారావు, గని, మోజేష్, నాగేశ్వరరావు సిరిగిరి వెంకట్రావు, పాల్, కాటన్ డేవిడ్, యూనస్, దుగ్గి భద్రయ్య, ఖాసిం పాల్గొన్నారు.

■ మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేయాలని ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో మహాత్మగాంధీ జయంతి వేడుకల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, ఇన్‌చార్జ్ సర్పంచ్ కుంభా లక్ష్మి, ఎంపీటీసీ కె.వీరమ్మ, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, నాయకులు చిలకా జైపాల్, అబ్బూరి వీరాంజనేయులు, ఉన్నం హుసేనయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పట్టణంలోని గాంధీచౌక్ వద్ద విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు



తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ సురేష్



ధూళిపాళ్లలో గాంధి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



పట్టణంలోని 24వ వార్డులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధిచిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నేడు

ముప్పాళ్ల: మండలంలోని లంకెలకూరపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎం.భవానీశంకర్ సోమవారం తెలిపారు. వైద్య పరీక్షలలో భాగంగా తీసుకున్న టోకెన్ దారులందరూ శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందాలన్నారు. అనారోగ్యంతో బాధపడేవారంతా శిబిరం ద్వారా వైద్య సేవలు పొందవచ్చన్నారు.

ఇద్దరు నిందితులు అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 20 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్రబాబు సోమవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు ములకలూరు గ్రామం వద్ద తనిఖీలు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న కండ్లగుంట ఆంజనేయులును అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా చిత్రాలయ థియేటర్ వద్ద మరో వ్యక్తి రాజును అరెస్ట్ చేసి అతని వద్ద 9 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్ల ఎస్ఐ తెలిపారు.